తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
10 జనవరి 2026
పేజీలు : 8
Follow :

# కాంగ్రెస్ సర్కారుతో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది

- ○ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- ○ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం
- ○ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు

**పెద్దపల్లి, జనవరి 09 (జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని 13,14,32 మరియు 33 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ శంకుస్థాపనలు చేసి వారికి ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చాలా మేరకు సొంతిల్లు లేని పేద ప్రజలు ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి



పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని రహదారులను అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎ.ఈ, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

### పత్తాలేని కాంట్రాక్టర్.. ఉపకేంద్రం భవనంను

# పూర్తి చేసేది ఎవరు..?

○మందలించేవారు లేరు.. పట్టించుకునే నాధుడు అసలే లేరు..!! ○ సుందరగిరిలో ఆరోగ్య ఉపకేంద్రం భవనం పరిస్థితి.. ○ మూడు సంవత్సరాలు దాటిన పూర్తికానీ భవనం.. ○ ప్రభుత్వ పాఠశాలలో వైద్య సేవలు..



**చిగురుమామిడి జనవరి 09 (జనంసాక్షి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లక్షలాది రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన ఆరోగ్య ఉపకేంద్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఆ ఆరోగ్య ఉప కేంద్రం నేటికి పూర్తి కాకపోవడం గమనార్హం. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామపంచాయతీ వద్ద 202లో 16లక్షల రూపాయలతో అప్పటి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు మూడు సంవత్సరాలు గడుస్తున్న భవనం నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అవాసంగా మారిందే తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలన్న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కాంట్రాక్టర్ భవనాన్ని పూర్తి చేయలేకపోయారు. సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిధులు మంజూరైన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, గుత్తేదారికి ఆసక్తి లేకపోవడంతో కాస్త పత్తలేకుండా పోయారు. మధ్యలో నిలిచిపోయిన ఆరోగ్య ఉపకేంద్రం పనులు పూర్తి చేసేందుకు కనీసం కాంట్రాక్టర్ ను ఎవరు కూడా మందలించిన పాపన పోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. చాలీచాలని కిరాయి ఇండ్లలో ఉప కేంద్రాన్ని నడిపిస్తుండడంతో ఆ ఇంటి అద్దె కట్టలేక ఆరోగ్య ఉప కేంద్రం ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఇంటి అద్దె కట్టకపోవడంతో ఆ రూములు కాస్త ఖాళీ చేయించినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ పాఠశాలలోని ఓ గదిలో ఉప కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోగ్య ఉపకేంద్రాన్ని వెంటనే పూర్తిస్థాయిలో నిర్మాణం చేసిప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపై దృష్టి పెట్టి కాంట్రాక్టర్ ను మందలించి నిర్మాణం పూర్తి చేయించాలని గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడపుల దిలీప్ కుమార్ తదితరులు కోరుతున్నారు.

# భావితరపు సైంటిస్టులను తయారుచేసిన ఉపాధ్యాయులు పూజనీయులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9 (జనంసాక్షి):** గత రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నేడు మూడవ రోజుతో ముగిసింది రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 870 ప్రదర్శనలు 1700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 7 విభాగాలలో అద్భుతమైన ప్రదర్శనను చూపి జూనియర్, సీనియర్, నేషనల్ మరియు సౌత్ ఇండియా స్థాయిలకు ప్రతి విభాగం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి నేడు కూడా ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించడమే కాకుండా ఒక్కొక్కరికి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకుని అవి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాయో ఏ ఉద్దేశంతో తయారు చేశారు తెలుసుకొని వ్యక్తిగతంగా అభినందించడం జరిగింది అంతేకాక విద్యార్థులకు సమాజానికి అవసరమైన ఆవిష్కరణ చేయాలని సూచించి ఉత్తేజ పరచడం జరిగింది. చివరగా ముగింపు సమావేశం శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారి అధ్యక్షతన శ్రీ చిన్నమైల్ అంజా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రారంభించుకోవడం జరిగింది సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు





తెలియజేసిన సభాధ్యక్షులు రమణా రెడ్డి ఉపాధ్యాయులు పాత్ర గురించి సమాజంలో ఉన్నతమైనదిగా ప్రతి విద్యార్థిని ఎన్నడూ మర్చిపోని విధంగా ఉంటుందని కొనియాడినారు అదేవిధంగా విద్యార్థులను విద్య అర్జించడం లోనే కాక సర్వతో ముఖాభివృద్ధి సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉపాధ్యాయులు ఆ విధంగా కృషి చేయాలని సూచించినారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధ రామ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సవివరంగా తెలియజేసి సహకరించిన 33 జిల్లాల అధికారులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. డైరెక్టర్ నికోలాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేకమైన పథకాలను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల సంక్షేమానికి కొత్త కొత్త కార్యక్రమాలు ఎన్నో చేబడుతున్నామని అవి విద్యార్థుల విద్యాభివృద్ధికే కాక సహ పాఠ్యాంశాలలో అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాయని వివరించినారు ముఖ్య అతిథి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు దేశభక్తి కూడా అవసరమని మారుతున్న సమాజపు అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను రూపొందించాలని ఆ విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపినారు అనంతరం వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ల ప్రధానంతో కార్యక్రమం ముగిసింది.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**మంథని, (జనంసాక్షి) :** యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తుతో కూడిన జీవితాలను నాశనం చేసుకోవద్దని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గంజాయి, మత్తు పదార్థాల వినియోగం కు వ్యతిరేకంగా కమాన్ పూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, యువతకు అవగాహన సదస్సును నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలను నమ్మి, వారి భవిష్యత్తు కోసం ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి చదివిపిస్తుంటే.. కొంతమంది విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడి తల్లిదండ్రులకు తీరని వేదను మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని, ఇలాంటి దురాలోచనలకు, దురలవాట్లకు దూరంగా ఉండాలని వారు సూచించారు. డ్రగ్స్ పై పోలీస్ కళాబృందం వారు పాడిన పాటలు అందరిని ఆలోచింపజేశాయి. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిసిపి రామ్ రెడ్డి , ఏసిపి మడత రమేష్ లను సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు లు మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఎక్సైజ్ ఎస్సై ప్రసాద్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు, స్థానిక యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**రుద్రంగి జనవరి 9 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల 9వ తరగతి విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి భోగి సంక్రాంతి కనుమ ప్రత్యేకతలను వివరిస్తూ బొమ్మల కొలువు, భోగి పండ్లు, భోగి మంటలు, ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అదే విధంగా పాఠశాల డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్, పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు రుద్రంగి విద్యార్థుల ఎంపిక



రుద్రంగి జనవరి 9 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత రెండు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి పీఎం ఎస్సారై క్రీడా పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. అందులో లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం మనీషా, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం ధనుష్, పరమేష్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పీఎం ఎస్ఆర్ఐ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరిని రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ హనుమంతు, సతీష్, వేణు, మరియు ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు అభినందించారు.

## క్షయ నిర్మూలనకు చర్యలు

**ముస్తాబాద్ జనవరి 9 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రమంలో క్షయవాది నిర్మలనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది అన్ని ఏఎన్ఎం ప్రమీల అన్నారు మండలం లోని బంధానకాల్ పల్లె ధవాఖానలో శుక్రవారం టీబీ పై అవగానా కార్యక్రమం నిర్వహిచారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవ్య సర్పంచ్ చిగురు నరేష్, ఉప సర్పంచ్ ఎలగందుల సుమన్, వార్డు మెంబర్లు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు

## పిల్లలకు,గర్భిణీలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని

### సర్పంచ్ బియ్యాని శివకుమార్



ముత్తారం జనవరి 09(జనంసాక్షి) ముత్తారం మండలం మైదంబండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ శివకుమార్ పర్యవేక్షించి కమిటీ (ఒఒటూఅ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.అనంతరం చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా అన్నప్రాశన అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు,గర్భిణీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని,కేంద్రాల నిర్వహణలో నాణ్యత పాటించాలని సర్పంచ్ సూచించారు.ఒఒటూఅ సమావేశం.కమిటీ సభ్యులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రంలోని వసతులు,రికార్డుల నిర్వహణ హాజరుపై చర్చించారు. కేంద్రంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అనంతరం అంగన్వాడి కింద దానికి వచ్చిన నూతన సర్పంచ్,పాలకవర్గాన్ని అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి పాలకవర్గ సభ్యులు రేకుంట్ల రాజు,జక్కుల చంద్రమౌళి, దారా శంకర్,బియ్యాని నరేష్,కలవేన నవలోక,తోపాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు.అంగన్‌వాడీ టీచర్లు, ఆయా సిబ్బంది,మహిళా చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలంలో ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ




**మేడిపల్లి,జనవరి 9 (జనంసాక్షి):**విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మోడి గిఫ్ట్" సైకిళ్ల పంపిణీ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, వారి విద్యా ప్రయాణానికి బలమైన తోడ్పాటు అందించాలన్న సంకల్పంతో, మేడిపల్లి మండలంలోనీ వల్లంపల్లి, కల్వకోట, కొండాపూర్,మేడిపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు ప్రయాణ ఇబ్బందులు తొలగించి, చదువుపై దృష్టి పెట్టే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు స్వయంగా అందజేస్తూ,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదన్న ధృడ సంకల్పంతోనే ప్రధాని శ్రీ నరేంద్ర మోది మార్గదర్శకత్వంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ వారి జన్మదినం సందర్భంగా 'మోడి గిఫ్ట్' వంటి వినూత్న కార్యక్రమాలను తీసుకొచ్చారని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి పేద విద్యార్థికి విద్యలో సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని డాక్టర్ వికాస్ తెలిపారు. విద్యార్థులు సైకిళ్ల ద్వారా పాఠశాలలకు సురక్షితంగా, సులభంగా చేరుకోవడంతో పాటు, చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఏర్పడుతుందని, ప్రజాహిత కార్యక్రమాల ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాదని స్పష్టం చేశారు. "మోడి గిఫ్ట్" కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ఒక చారిత్రక కార్యక్రమంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దశరథ్ రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు సురేష్, భీమారం మండల అధ్యక్షుడు శివ కుమార్, మండల ఉప అధ్యక్షులు రమేష్,భూమేష్ ,సంజన శ్రీనివాస్, రమ్య గోపి,ముంజ శ్రీనివాస్,లక్ష్మీరాజం,ఎస్ ఎన్ రెడ్డి, జలపతి రెడ్డి,జగన్ రెడ్డి,మధు,ఆనంద్ రావు, ప్రిన్సిపాల్ సత్తార్ఖాలీ, ఎంఇఓ ఆకుల లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ ఆర్థిక సహాయం



**ముస్తాబాద్ జనవరి 9 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామానికి చెందిన మ్యాకల రాజనర్సు గత కొన్ని నెలల క్రితం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మృతిచెందారు.కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న రాజనర్సు మృతి చెందడంతో భార్య రమ్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇద్దరు చిన్న కుమార్తెలు తండ్రి లేని లోటుతో పాటు జీవన భారం మోస్తున్నారు.ఈ కుటుంబ దయనీయ స్థితిని గమనించిన పోతుగల్ గ్రామ యువకులు ఈ విషయాన్ని గ్రామ ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబరాలు, హంగులు లేకుండా, ఆ వేడుకల ఖర్చును నిరుపేద కుటుంబానికి ఉపయోగపడేలా రూ.10,000 నగదు సహాయాన్ని రమ్య కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ మాట్లాడుతూ? గ్రామంలోని యువత, ప్రజాప్రతినిధులు తమ పుట్టినరోజులు, శుభకార్యాలను ఆర్భాటంగా కాకుండా అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం చేసే విధంగా జరుపుకోవాలని సూచించారు. గ్రామ యువతలో సేవా భావం పెంపొందాలని, పోతుగల్ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు గతంలో కూడా తన కుమారుని జన్మదినం సందర్భంగా మరియు ఇతర సందర్భాలలో అనేకమార్లు నిరుపేదలకు సహాయం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగరాజు, బండ రమేష్, జంగ లక్ష్మీనారాయణ,రేపాక బాలనర్సు, నాని, కిట్టు, శ్రీకాంత్, తిరుపతి, సాయి, చీకోటి మహేష్, వరి వెంకటేష్, సుమన్, రాము, రాకేష్, గీస శ్రీను, సాగర్, వంశీ, చెన్న నరేష్ ,కనకరాజు,మెరుగు నరసింహులు,మైసమ్మ యూత్ సభ్యులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విద్యోదయ విద్యాసంస్థలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు



**జమ్మికుంట, జనవరి 9 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థలో డే క్యాంపస్ ఇ హాస్టల్ క్యాంపస్ నందు రెండు రోజుల పాటు ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా పాఠశాల డైరెక్టర్ యేభూషి జ్యోతి, పాఠశాల కరస్పాండెంట్ యేభూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేభూషి మహాలక్ష్మీల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యేభూషి ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన, సాంప్రదాయకమైన పండుగలలో ఒకటని,సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించేకాలం కాబట్టి దీనిని మకర సంక్రాంతి అని పిలుస్తారన్నారు. ఇది ముఖ్యంగా పంటలకు,ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే పండుగ అని అన్నారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారన్నారు. మొదటి రోజు భోగి బోగిమంటలతో,రెండవ రోజు మకర సంక్రాంతి పొంగలి, పిండివంటలతో, మూడవ రోజు కనుమ పండుగ ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యేభూషి జ్యోతి,పాఠశాల కరస్పాండెంట్ యేభూషి ఆర్యన్ కౌశిక్,అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేభూషి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థిని, విద్యార్థులు ప్రముఖులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో

## ఈ నెల 11న మాల సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

**బోధన్, జనవరి 9 ( జనంసాక్షి ) :** ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన మాల కులస్తులైన సర్పంచులు, ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, బోధన్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య తెలిపారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని తెలంగాణ తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు రేఖాందాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక రాజకీయాల్లో మాల కులస్తులు తమకు వచ్చిన అవకాశాలని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవలు అందిస్తూ, చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగానే వారిని ప్రోత్సాహం కల్పించేందుకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో 11వ తేదీన ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇది కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ రిక్క లింబాద్రి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య, ఎట్ల నాగరాజు తదితరులు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి బోధన్, నిజాంబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో గ్రామాల వారిగా సర్పంచులు, ఉపసర్పంచులుగా గెలిచిన మాల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆనంపల్లి ఎల్లయ్య కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు మిర్జాపురం సాయన్న. మాజీ సర్పంచ్ బంటు సాయిలు, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు రేకం దాసు. మాల మహానాడు బోధన్ డివిజన్ ఉపాధ్యక్షుడు కారం స్వామి, పట్టణ సహాయ కార్యదర్శి సంజీవ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు ఉన్నారు.




## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



### ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

### బస్తీ దవాఖానకు ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**బోధన్, జనవరి 9 ( జనంసాక్షి ) :** ప్రజల ఆరోగ్యాల పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలోని 32వ వార్డు పరిధిలో పాత చావిడి భవనంను అన్ని విధాలుగా ఆధునీకరించి నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వసతి సదుపాయాలు, నిష్ణాతులైన వైద్యులను అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వపరంగా సర్కారీ దవాఖానాల ద్వారా ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్తీ దవాఖాలోని వివిధ విభాగాలను పరిశీలించి, అందుబాటులోకి వచ్చిన వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవాఖానాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు నిర్వహిస్తూ, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని అన్నారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి డబ్బులు ఖర్చు చేసుకోకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డిఎంహెచ్వో బి రాజశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సమత, పీవో ఎఎం పీవో డాక్టర్ రాజు, ఎంసిహెచ్ పీవో డాక్టర్ శ్వేత, ఎన్ హెచ్ఎం డిపివో విశాల రాణి, బోధన్ తహసిల్దార్ విట్టల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, డిసిసి జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, బోధన్ సీడీపీఓ డి.పద్మ, టీపీసీసీ డెలికేట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూర్బన్ నిధులతో చేపట్టిన పనులపై విచారణ చేపట్టాలి

## ఎంపీ అరవిందుకు ఎడపల్లి సర్పంచ్ ఫిర్యాదు



**ఎడపల్లి, జనవరి 9 ( జనంసాక్షి ) :** కోట్లాది రూపాయలతో ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో రూర్బన్ నిధులతో నిర్మించిన పనులపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎంపీ అరవింద్ ధర్మపురికి ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలో రూర్బన్ నిధులతో కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, క్రీడా ప్రాంగణం, ఇతర గ్రామాలలో గోదాముల నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులు కోట్లాది రూపాయలతో చేపట్టడం జరిగిందన్నారు. అయితే అప్పటి పాలకులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై పనులను నాణ్యతతో చేపట్టకపోవడంతో ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాలతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఎడపల్లి మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ రూపం కోల్పోయిందని ఆయన ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి పాలకుల ఒంటెద్దు పోకడలతో ప్రస్తుతం మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. రూర్బన్ పథకంకు ఎడపల్లి మండలం ఎంపిక కావడం సంతోషమైన విషయం అయినప్పటికీ అప్పటి పాలకులు అవినీతికి పెద్దపీట వేసి పనులను సరైన రీతిలో చేపట్టకపోవడంతో అవి నేడు కూలిపోయే స్థితికి చేరుకున్నాయని ఎంపీకి వివరించారు. ఈ మేరకు అవినీతి అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని శిథిలావస్థకు చేరుకున్న భవనాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా నిధులు మంజూరు చేయాలని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఎంపి అరవింద్ ధర్మపురిని కోరారు. ఆయన వెంట ఎడపల్లి మండల బిజెపి నాయకులు ఉన్నారు.

## జాతర బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## జాన్కంపేట్ సర్పంచ్ సుంచనకోట అనురాధ



**ఎడపల్లి, జనవరి 9 ( జనంసాక్షి ) :** దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఎడపల్లి మండలం జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సర్పంచ్ సుంచలకోట అనురాధ కిషన్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన జాతర బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా గ్రామస్తులు అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంకు జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వేలాది మది భక్తులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మరియు ముఖ్యంగా తాగునీరు, క్యూలైన్లో రద్దీ లేకుండా, అష్టముఖి కోనేరు వద్ద గట్టి బందోబస్తు, మహిళలకు బట్టలు మార్చుకునే గదులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సర్పంచ్ సూచన కోట అనురాధ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ కృష్ణ, వార్డ్ మెంబర్లు, ఆలయ కార్యనిర్వహణ అధికారి అధికారి గింజుపల్లి వేణు, సిబ్బంది రఘు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఇప్పపెల్లి గ్రామంలో ఫారెస్ట్ భూములను చదును చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**కథలాపూర్ జనవరి 9 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో ఫారెస్ట్ భూమిని గుర్తు తెలియని వ్యక్తులు చదును చేశారు. దీనితో ఇప్పపెల్లి గ్రామస్తులు ఫారెస్ట్ భూమిని చదును చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చదును చేసిన భూమి వద్దకు వెళ్లారు. అక్కడికి గ్రామస్తులందరూ కలిసి ఇప్ప పల్లి గ్రామానికి చెందిన భూమి ని చదును చేస్తే ఊరుకోమని, గ్రామంలోని ఫారెస్ట్ కొంతమంది వ్యక్తులు కావాలని చదును చేసి తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. గ్రామస్తులు చదును చేసిన భూమి వద్దకు వెళ్లి సెక్షన్ ఆఫీసర్ ముస్తాఫ్ వారికి ఫారెస్ట్ భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుంటుందని తెలపడంతో శాంతించారు. అధికారులు అందులో మొక్కలు నాటుదామని గ్రామస్తులకు మాట ఇవ్వడం జరిగింది. దీంతో గ్రామస్థులు సానుకూలంగా వ్యక్తం చేశారు.



# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదాం

### ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం చిన్నారులకు అవసరం

### తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడుదాం

### మెగా రక్తదాన శిబిరం గూర్చి విస్తృత అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం రోజున లక్ష్మీదేవి గార్డెన్స్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ కళాశాల,సాందీపని డిగ్రీ కళాశాల,స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమిల్ హైమాద్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 మందికి పైగా ఉన్నారని వారికి ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదామని విద్యార్థులకు సూచించారు. ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 నుండి 20 రోజుల పాటు కాపాడవచ్చునని అలాంటి చిన్నారులు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది ఉన్నారని వారి చిన్న ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం 2023 నుండి నేటి వరకు ఐదు వేల యూనిట్ల రక్తాన్ని రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల ద్వారా సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు జిల్లావ్యాప్తంగా ఉన్న యువత రక్తదానానికి కదిలి రావాలని అన్నారు మరిన్ని వివరాల కోసం 9492874006,88973 49872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,డాక్టర్ పుట్ల అనిల్,డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్‌ను బొకే అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాలయంలో అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా ఉన్నాయా, భోజనం నాణ్యత ఎలా ఉందని, టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా, వాటిలో రన్నింగ్ వాటర్ వస్తునా, త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టోరేజ్ ని పరిశీలించి సరకుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న నిల్వలను స్టోరేజీలో ఉన్న నిల్వల వివరాలను ఆరా తీసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆన్నారు.ఈ సందర్శనలో ప్రిన్సిపల్ మంగమ్మ , ఎమ్మార్వో విజయ్ కుమార్, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ భానుశ్రీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పిట్లం విద్యార్థి

**పిట్లం జనవరి 09 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పరిధిలోని ఇందిరాగాంధీ స్టేడియం లో నిర్వహించిన అథ్లెటిక్స్ అండర్?20 బాలుర విభాగం 400 మీటర్ల పరుగుల పోటీలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, పిట్లం 10వ తరగతి విద్యార్థి ఎన్. శ్రీరామ్ మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు.ఈ ప్రతిభతో శ్రీ రామ్ ఈ నెల 18 వ తేదీన అదిలాబాదు స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంజీవ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో నూ మెరుగైన ప్రతిభ కనబర్చి పాఠశాల కూ గ్రామానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు




# అంగన్వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి



**బోధన్, జనవరి 9 ( జనంసాక్షి ) :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బోధన్ డివిజన్ లోని 113 అంగన్వాడీ కేంద్రాలకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ వారు ఉచితంగా గ్యాస్ పొయ్యిలు సమకూర్చారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో బియ్యం, ఇతర సరుకులు భద్రపరచుకునేందుకు అనువుగా ఉండే ప్లాస్టిక్ కంటైనర్లు స్థానిక నాయకుడు శరత్ అందించారు. బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ లోని మిగతా అంగన్వాడీ సెంటర్లకు కూడా వీటిని సమకూరుస్తామని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని హితవు పలికారు. కోరిన మేరకు సదుపాయాలు సమకూరుస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే మినీ అంగన్వాడీలను అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. ఎక్కడ కూడా మహిళల కోసం ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీ ఉద్యోగులు తమ హక్కులు, బాధ్యతలను గుర్తెరిగి చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ తహసిల్దార్ విట్టల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, డిసిసి జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, బోధన్ సీడీపీఓ డి.పద్మ, టీపీసీసీ డెలికేట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ తీరే వేరు..!

### పట్టుబడిన గంజాయి పై గోప్యత




**ఆర్మూర్,జనవరి 9(జనంసాక్షి):**ఆర్మూర్ ఎక్సైజ్ శాఖలో సీఐ తీరు భిన్నంగా కనిపిస్తుంది.ఇప్పటివరకు విధులు నిర్వహించిన సీఐలు మత్తు నిషేధిత పదార్థాలపై పై అవగాహన కల్పిస్తూ,కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉండేవారు.ఆర్మూర్ సర్కిల్ పరిధిలో పట్టుబడిన మత్తు నిషేధిత పదార్థాలపై వివరాలను వెల్లడించాల్సిన సీఐ బాస్ గోప్యత వహించారు.గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులు 1200 గ్రాముల గంజాయిని నలుగురు ముఠా సభ్యుల నుండి పట్టుకున్నట్లు తెలిసింది.ఇదే విషయమై పూర్తి వివరాలతో తెలుసుకునేందుకు ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి జర్నలిస్టులు వెళ్లారు.పట్టుబడిన గంజాయి విషయమై ఎస్సై స్థాయి అధికారులను అడగగా సీఐ భోజనానికి వెళ్లారని వచ్చాక చెప్తారని మీడియా ముఖంగా చెప్తారని చెప్పారు.సుమారు నాలుగు గంటల పాటు జర్నలిస్టులు అక్కడే వేచి ఉన్నారు.ఎక్సైజ్ సీఐ రాకపోవడంతో ఇద్దరూ ఎస్సైలు, కానిస్టేబులు హడావిడిగా గంజాయితో పట్టుబడ్డ నలుగురిని వాహనంలో తీసుకెళ్లి కోర్టులో హాజరు పరిచారు. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడిన అందుబాటులో ఉండాల్సిన ఎక్సైజ్ శాఖ సీఐ అంజిత్ రావు దరిదాపులో కనబడకుండా పోయారు. కార్యాలయంలో ఉండరు.. ఫోన్ లిఫ్ట్ చేయరు...గంజాయి పట్టుబడ్డ విషయమై ఎక్సైజ్ కార్యాలయం వెళ్లగా మధ్యాహ్నం నుండి సిఐ అందుబాటులో లేరు.ఎక్సైజ్ సీఐ అంజిత్ రావుకు కార్యాలయం నుండే ఫోన్ చేసిన లిఫ్ట్ చేయలేదు.ఎక్సైజ్ శాఖ సీఐ అంజిత్ రావు విధుల్లో చేరినప్పటి నుండి ఇదే తంతు కనిపిస్తుంది.ఏదైనా సమాచార నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన లేరు అనే సమాధానం వస్తుంది.ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయని పరిస్థితి కనబడుతుంది.అసలు ఈ సారు సమస్య ఏంటో ఉన్నత అధికారుల కైనా అర్థమవుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది.అసలు విధులు నిర్వహిస్తున్నారా.. విధుల హడావిడిలో ఫోన్లు ఎత్తడం మరిచారా.. అనే ఆలోచన రేకెత్తిస్తుంది.ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై కాస్త నజరు వేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# సిపిఐ జెండా ఆవిష్కరించిన భారత కమ్యూనిస్టు పార్టీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9 (జనం సాక్షి)**ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ. ప్రచార జాత సందర్భంగా రాజంపేట మండలం చేరుకున్న వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సందర్భంగా రాజంపేట బసవన్నపల్లి ఆరుగొండ కొండాపూర్ గ్రామాల్లో సిపిఐ జెండా ఆవిష్కరణ నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ముందు హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. లేకుంటే ఈ నెల జనవరి 18న చలో ఖమ్మం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభకు సుమారుగా 10 లక్షల మంది సిపిఐ కార్యకర్తలు అభిమానులు కార్మిక సంఘాలు మేధావులు విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్, సిపిఐ జిల్లా నాయకులు మల్లేష్, రాజంపేట మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్, హనుమాన్లు నాగమణి, స్వప్న, రాజవ్వ, సాయిలు, రేణుక, చంద్రయ్య, రాజయ్య, రాములు చంద్రశేఖర్ అరుణ్ రాజ గౌడ్. లింగం రాజన్న మల్లన్న సాయిరాం, సిద్ధిరములు, రాజంపేట బసవపల్లి అరుగొండ కొండాపూర్ గ్రామ శాఖలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ పోరాడుతుందని చలో ఖమ్మం సిపిఐ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

# నేటి నుండి ఈ నెల 16వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

## జిల్లా విద్యా అధికారి జి.శారద



**పెద్దపల్లి,జనవరి 09(జనంసాక్షి) :**
జనవరి 10 నుంచి 16 వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించమని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటుపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కరస్పాండెంట్ లకు తెలియచేయునది సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి10వ తేదీ నుంచి16 వరకు ప్రభుత్వము అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించనైనది. ప్రభుత్వము ప్రకటించిన విధముగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని,ఏదేని పాఠశాలలు నడిపిస్తున్నట్లు తమ దృష్టికి సమాచారం వచ్చినట్లయితే సెలవుల్లో ఉపాధ్యాయులను పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసినట్లయితే అట్టి పాఠశాలల యజమాన్యముల పైన కఠిన చర్యలు తీసుకుంటామని, పాఠశాలలకు సంబంధించిన వివరములను ఉన్నతాధికారులకు సిఫారసు చేయవలసి వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద ఆ ప్రకటనలో తెలిపారు.

# రెవెన్యూ రికార్డులు అనధికారికంగా నమోదు చేసిన సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ సస్పెండ్

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జనవరి 09(జనంసాక్షి) :**
రెవెన్యూ రికార్డులను అనధికారికంగా నమోదు చేసినందుకు గాను ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటేషన్ పై సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఇంతియాజ్ అలీ సస్పెండ్ చేస్తూ లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా డిప్యూటీషన్ పై పని చేస్తున్న ఇంతియాజ్ అలీ గతంలో పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ , రికార్డుల నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెవెన్యూ పహాణిలో పేరు తప్పుగా అనధికారికంగా నమోదు చేశారని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కు ఇటీవల సంబంధిత పట్టాదారు అందించిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించి పెద్దపల్లి తహసిల్దార్ ను నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించారని, పెద్దపల్లి తహసిల్దార్ అందించిన నివేదిక ప్రకారం రికార్డులను అనధికారికంగా నమోదు చేసినట్లు తేలిందని తెలిపారు.అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ ను సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

❍ తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత ❍ పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్‌లి
❍ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం




**పెద్దపల్లి జనవరి 09 (జనంసాక్షి) :**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, రంగంపల్లి లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు.బీసీ వెల్ఫేర్ శాఖ నుండి రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ వాడుతామని, సీట్ బెల్ట్ పెట్టుకుంటామని, వాహన సంబంధిత అన్ని పత్రాలు సరిగా ఉంచుకునేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించి వారి వద్ద నుండి ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తాం అని అండర్ టేకింగ్ పత్రం తీసుకురావాలని విద్యార్థులకు పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐ అనిల్ కుమార్, ఎస్ ఐ సహదేవ్ సింగ్ ప్రిన్సిపాల్ మణిదీప్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిట్టూరు గ్రామంలో గుండె జబ్బుతో మహిళ మృతి





వ్యాధితో మృతి చెందాడు.

**పెద్దపల్లి,జనవరి 09(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన కొండ లక్ష్మ (56) సం!! బుధవారం రాత్రి అకస్మాత్తుగా గుండె నొప్పితో మరణించింది. కేవలం 20 నిమిషాల్లోనే అపస్మారక స్థితిలోకి వెళ్లగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకుపోయే క్రమంలోపే ప్రాణాలు విడిచింది.తల్లి మరణవార్త విన్న కొడుకు సతీష్, కోడలు కవిత, కూతుర్లు సరిత వనిత, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. గ్రామస్తులు సైతం హఠాన్మరణం విని ఆశ్చర్యాన్ని గురయ్యారు. పలువురు కంటతడి పెట్టారు. అందరితో కలివిడిగా ఉండి నవ్వుతూ, మాటలతో కుటుంబ సభ్యులను ఆనందపరిచేది. తన మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. లక్ష్మ భర్త కొండ చంద్రయ్య కిడ్నీ మృతురాలి మరణ సమాచారం విన్న గ్రామ సర్పంచి ఆకుల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యుల పరామర్శించి అంతక్రియలకు సైతం అన్ని ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులు బంధువులు డబ్బు చప్పుళ్ల మధ్య కళాకారుల నృత్యాలతో ఘనంగా అంత్యక్రియలు జరిపారు.

# న్యూ హరి జోన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

❍ ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలలోపాల్గొన్న యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్




**సుల్తానాబాద్,జనవరి 09(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ లో గల న్యూ హరి జోన్,స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు సాంప్రదాయ సిద్దంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పాల్గొని, భోగి మంటలను వెలిగించడం జరిగినది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే భారతదేశానికి ఓ గొప్ప చరిత్ర ఉందని భారత దేశ సాంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మన దేశం వ్యవసాయ దేశమని,మన దేశంలో వ్యవసాయం ఎక్కువగా చేస్తామని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతన్నలకు పెద్ద పండుగ అని ఈ పండుగ అప్పుడు భోగిమంటలతో ప్రారంభమయ్యే ఈ పండుగ కనుము పండుగతో ముగుస్తుందని ఈ మూడు రోజులపాటు ఇంటిళ్లపాటు ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సప్న సంతోష్ రావు మాట్లాడుతూ మా యొక్క న్యూ హరి జోన్ పాఠశాలలో భారత దేశ సాంస్కృతికి నిలువెత్తు నిదర్శనమైన సంక్రాంతి పండుగ యొక్క గొప్పతనాన్ని నేటి తరానికి చాటి చెప్పాలని, ఆ తరంలో గొబ్బెమ్మలు గంగిరెద్దులు హరిదాసులు పండగ యొక్క ప్రాముఖ్యత అప్పాలు చేయడం, పిండి రుబ్బడం కొత్తగా నాట్లు వేయడం, అన్ని కళ్లకు కట్టే విధంగా చూపించే విధంగా ఇక్కడ కార్యక్రమాన్ని నిర్వహించామని, మా విద్యార్థులు అన్నిటిలోను ముందంజలో ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు భారతదేశం యొక్క పండుగ ప్రతిష్టతను తెలియజేసే విధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సుల్తానాబాద్,జనవరి 09(జనంసాక్షి) :**
శుక్రవారం గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి డా.గొల్డి బల్బీర్ కౌర్ మాట్లాడుతూ, మన దేశం పండుగలకు నిలయమని అందులో ముఖ్యంగా రైతుల పండుగ అతిపెద్ద పండుగ ఈ సంక్రాంతి. సూర్యుడు ధనురాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించడాన్నే మకర సంక్రాంతి అంటారు. సంక్రమణం అంటే మార్పు అని అర్థం.రైతు కొత్త పంట చేతికొచ్చిన ఆనందంలో, సూర్యభగవానుడికి కృతజ్ఞతలు తెలుపుతూ కొత్త బియ్యం, పాలు, బెల్లంతో పొంగలి చేసి, పొంగేలా వండి దేవుడికి సమర్పించడం, దీనిలో పాలు పొంగడం శుభానికి సంకేతం. ఇది సంక్రాంతి సంబరాల్లో ముఖ్యమైనదని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గర్రెపల్లి గ్రామ సర్పంచ్ వీరగొని రమేష్ గౌడ్ నర్సయ్యపల్లి గ్రామ సర్పంచ్ జూపల్లి తిరుమల రావు పాల్గొన్నారు.భోగి మంటలతో ఈ వేడుకలు ప్రారంభించి, సంక్రాంతి సాంప్రదాయ వంటకమైన “పాల పొంగలి” తయారు చేశారు.






## ముగ్గులు వెనుక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మిక కోణాలు దాగి ఉన్నాయి..!

### ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్



**సుల్తానాబాద్,జనవరి 09(జనంసాక్షి) :** ముగ్గులు వెనుక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్య కోణాలు దాగి ఉన్నాయని ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ అన్నరు. శుక్రవారం ప మండలం లోని ఐతరాజ్ పల్లి పాఠశాలలో జరిగిన లో ముగ్గుల పోటికి ముఖ్యతిధిగా హాజరైన భూమేష్ మాట్లాడుతూ ముగ్గుల,పోటీలు నిర్వహించకపోతే రానున్న కాలంలో ముగ్గులు వేయడం అనే సాంప్రదాయాన్ని మరచిపోయే ఆస్కారమే ఎక్కువగా ఉన్నదని , ఈ ముగ్గుల వెనుక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్య కోణాలు దాగి ఉంటాయి అని , ముగ్గులు వేయడం ద్వారా శరీరం లోని అన్ని భాగాలకు తగిన వ్యాయామం అందుతుంది అని , పురాతన కాలం నుండే ముగ్గులు ప్రాచుర్యం లో ఉన్నాయి అని , ఆ రోజుల్లో ముగ్గులు సూచకాలుగా పనిచేసేవి అని ,పూర్వం రోజూ సాధువులు, సన్యాసులు, బ్రహ్మచారులు ఇల్లిల్లూ తిరిగి బిక్ష అడిగేవారు అని , ఏ ఇంటి ముందైనా ముగ్గు లేదంటే ఆ ఇంటికి వేళ్ళేవారు కాదు అని , వారే కాదు అడ్డుక్కునేవారు కూడా ముగ్గు లేని ఇళ్ళకు వెళ్ళి అడ్డుక్కునే వారు కాదు అని , ఇంకా ముగ్గుల్లోని చుక్కలు , గీతలు , నక్షత్రాలు , పుష్పాలు , తీగలు తో వేసిన ముగ్గుల ద్వారా ఆ ఇంటి పరిస్థితిని అర్థం చేసుకొనే వారు అని ఆలా మన సాంప్రదాయాల్లో నిగూడంగా ఓ జ్ఞానం దాగి ఉంది అని మన ఆచార సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అని , పాఠశాల జిల్లాలో మొదటి ఐదు ఉత్తమ పాఠశాలల్లో ఒకటిగా ఉండడం ఉపాధ్యాయుల కృషే అని , పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహకరిస్తానని అన్నారు . అంతకు ముందు భోగిమంటలు , బోగిపండ్ల కార్యక్రమాల్లో పాల్గొన్నారు ! పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి , కార్యదర్శి భాస్కర్ రెడ్డి , ఉపాధ్యాయులు డి రవీందర్ , వి తిరుపతి రెడ్డి , ఎన్ శ్రీలత , ఎం వెంకటస్వామి , టి తిరుపతి రావు , అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత,ప్రి ప్రైమరీపాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుద్దాలలో భవిత కేంద్రం ప్రారంభం





**సుల్తానాబాద్,జనవరి 09 (జనంసాక్షి) :** మండలంలోని సుద్దాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు భవిత కేంద్రం ప్రీ ప్రైమరీ క్లాస్ రూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శారద ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం సి ఎం ఓ కవితా రెడ్డి, మండల విద్యాధికారి రాజయ్య ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి సర్పంచ్ సంపత్ యాదవ్ ఉప సర్పంచ్ గుజ్జ సంపత్ , గ్రామ కార్యదర్శి సాగర్ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల తల్లితండ్రులు పాల్గొని ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మానసిక శారీరక వికలాంగుల పిల్లలకు ప్రత్యేకమైనటువంటి భవిత సెంటర్లో అందరితో పోటు సహిత విద్య అందించడమే లక్ష్యంగా ఏర్పాటు కాబడిన సుద్దాల గ్రామంలోని సెంటర్లో అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దబడినదని, మానసిక వైకల్యం అనేది శరీరానికే కానీ మనస్సుకు కాదు అని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని కోరారు . వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ కూడా ఇక్కడే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .అతిథులందరూ మాట్లాడుతూ ఈ పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతిలో కూడాను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందని మరియు వారికి కోసం ప్రత్యేకమైన తరగతి గది అన్ని వసతులతో కూడిన తరగతి గదిని తీర్చిదిద్దడం జరిగిందని గ్రామంలోని పూర్వ ప్రాథమిక విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా ఈ పాఠశాలలో చేరి విద్యాబుద్ధులు నేర్చుకోగలరని కోరనైనది.జిల్లా విద్యాశాఖ అధికారి శారద మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల నుండి ఈ పాఠశాల వివిధ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొంటూ విజయం సాధిస్తూ మంచి కీర్తిని పొందిందని అలాగే ఇటీవల కాలంలో స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో కూడా జిల్లా మొత్తంలో అన్ని వసతులు కల్పిస్తున్నట్టుగా 5 స్టార్ రేటింగ్ తో మొదటి స్థానంలో నిలిచిందని కొనియాడుతూ పాఠశాల ఆవరణ, పాఠశాలలోని నూతన భవనములు ఆహ్లాదకరంగా పచ్చదనంతో కూడుకు న్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భవితా పిల్లల తల్లిదండ్రులను శాలువతో సత్కరించడం జరిగినది. ఇలాంటి పిల్లలను ఓర్పుతోనేర్పుతో తీర్చిదిద్దుతున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

### వేములవాడ హంసిణి డిజి స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**వేములవాడ, జనవరి 9 (జనం సాక్షి)** వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్‌లో సంక్రాంతి పండుగ వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు రంగోలి (ముగ్గుల) పోటీలను నిర్వహించగా, వారు ఎంతో ఉత్సాహంతో పాల్గొని రంగురంగుల ముగ్గులతో పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ముగ్గుల ద్వారా పండుగ విశిష్టతను చాటిచెప్పారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు,నీళ్ల కోసం ఖాళీ బిందెలతో దర్నాకు దిగిన,మహిళలు

- నీటి కోసం మున్సిపల్ కార్యాలయం ముందు మహిళల నిరసన
- వేసవికి ముందే నీటి కష్టాలని ఆవేదన..
- వారం రోజులుగా నీరు నిలిచిపోయిందని ఖాళీ బిందెలతో కార్యాలయం ముట్టడి..





సుల్తానాబాద్,జనవరి 09(జనంసాక్షి) : వేసవి కాలం సమీపించక ముందే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా మున్సిపల్ పరిధిలో కోలాయి ల ద్వారా వచ్చే మంచి నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటూ ఖాళీ బిందెలతో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం దర్నా కు దిగారు. పలు కాలనీల లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండి ఆ ప్రాంతాలు ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో భూగర్భలలో పూర్తిగా నిటి నిలువలు లేకపోవడంతో బోర్లు, బావులు వేసిన బండ నీరు పడటం లేదని ఎన్ని బోర్లు వేసిన ప్రయోజనం లేకపోవడంతో తాము కోలాయి నీటిపై అదార పడి జీవిస్తున్నారు. ఈ మద్య కాలనీల్లో మున్సిపల్ ద్వారా వచ్చే నీరు సరిగా రాకపోవడంతో ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, నీరు సప్లై చేసే సిబ్బంది సైతం నిర్లక్ష్యం చేస్తున్నారనీ అవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం పది రోజులకు ఒకసారీ నీరందిస్తూ, కేవలం 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే ఇస్తున్నారనీ శీతకాలంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే రానున్న వేసవి కాలంలో పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుందనీ అవేదన వ్యక్తం చేశారు. 18 వేల జనాభా ఉన్న సుల్తానాబాద్ లో ఇలాంటి పరిస్థితి ఎదురువుతన్న అధికారం యంత్రాంగం ప్రజాప్రతినిధులలో చలనం లేదన్నారు. గతంలో అనేక సందర్భాలల్లో ప్రజా ప్రతినిధులకు అధికారులకు నీటి సమస్యను వివరించిన పట్టించుకున్న పాపాన పోలేదనీ కేవలం నల్ల నీటి పైనే అధారపడి జీవిస్తున్న కుటుంబాలకు నీరు అందనీ సందర్భాలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని దర్గా కాలనీ ముస్లిం మహిళలు పేర్కొన్నారు. కొన్ని సందర్భాలల్లో త్రాగాడానికి నీరు లేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని మినరల్ వాటర్ కొనలేక నిత్యవసరాలకు ఆ నీటిని వినియోగించగలమా అని అన్నారు. త్రాగేందుకు వాడితే ఎముకలు అరిగిపోతున్నాయనీ అందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో శాస్వత నీటి పరిష్కారానికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వాటర్ సమస్యపై కమిషనర్ను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజులలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టు తామని తెలిపారు.ఈ విషయం పై వివరణ మున్సిపల్ కమిషనర్ ను కోరగా నీటి సమస్య ఉంది.. పరిష్కారం చేస్తాంమున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు విస్తరణ పనులు జరుగుతున్న సందర్భంగా పలు కాలనీల్లో పైపులు పగిలి నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ అమృత 2.0 పనులు త్వరగా పూర్తి చేసి నీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

○ వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

○ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న విప్

**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.రానున్న ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు.28 వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి అవకాశం ఇవ్వాలని ప్రజలను ప్రతి ఒక్కరు కోరాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గతఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎక కాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు.దేశంలోని ఏ రాష్ట్రంలో ఏక కాలంలో రుణమాఫీ చేసిన దాకలలు లేవని తెలిపారు.గతంలో బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు.ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని కోరారు.గత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయి,గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి కేవలం రంగు రంగుల వీడియోల్లో మాత్రమే చేపట్టారని ఆనాడు కేసీఆర్ రాజన్న తంతల మీద మాట్లాడుతూ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఏటా 100 కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిందన్నారు.కాని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఆనాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి,పట్టణ అభివృద్ధి రెండు కళ్లలా ముందుకు పోతున్నాం అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వేములవాడలో ఎమ్మెల్యే గా మీ బిడ్డగా ఉనన్నానని నాకు చెయ్యి తిరిగే వారిని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించి వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి వేములవాడ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.2015 సంవత్సరంలో తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి వదిలేశారని కానీ పలు సందర్భంల్లో మూడవ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినట్లు వీడియోలు తీసుకొని ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు..ప్రజా పాలన ఏర్పడిన తర్వాత మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.పట్టణంలో సుమారు 2000 మంది అడుగు జాగా లేని ప్రజలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.10 కోట్లతో మురుగు నీరు గుడి చేరవు,మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు



చేస్తున్నాం అన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్న క్రమంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనాలకు ఏర్పాట్లు చేస్తే కొందరు భక్తులు వస్తారా అని మాట్లాడారని కానీ నేడు గత 3 నెలలుగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు.వేములవాడ ను పర్యటక రంగంలో అభివృద్ధి చేస్తున్నాని మొన్నటి రోజున గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే నాంపల్లి లో రోప్ వే,ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేస్తామన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని మంత్రులు త్వరలోనే వేములవాడ వచ్చి పనులను పర్యవేశిస్తరని తెలిపారు.పట్టణంలో 42 కుల సంఘాలకు సుమారు 6 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు..మీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడుతానని తెలిపారు.. వెనుకబడిన వేములవాడను అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు.ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి ప్రతి పక్షాలు చేస్తున్న దృష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.



## భీమన్న ఆలయంలో హుండీ లెక్కింపు

1,08,10,394/-కోటి 8 లక్షల పది వేల మూడు వందల తొంబై నాలుగు రూపాయలు ఆదాయం

**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర ఆలయంలో గత 15 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ. 1,08,10,394/- (ఒక కోటి ఎనిమిది లక్షల పది వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయలు) నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా మిశ్రమ బంగారం 32 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 100 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి , ఆలయ ఇన్‌చార్జ్ ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజినీకాంత్

**వేములవాడ (జనంసాక్షి):**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఇట్టి ముగ్గుల పోటీలలో దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగురంగులతో కూడిన ముగ్గులను వేశారు ఇందులో ఇంటర్మీడియట్ నుండి మొదటి విజేతగా రిషిక, రెండవ విజేతగా అభినయ, దీపిక పాఠశాల స్థాయి నుండి మొదటి విజేత దేవి ప్రియ రెండవ విజేత అర్చన లు ముగ్గుల పోటీలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పైన ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పండగల సందర్భంగా ఇలాంటి బహుముఖ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం ఎస్ఎఫ్ఐకే సాధ్యపడుతుందని తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యురాలు మక్కపల్లి పూజ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా విద్యార్థినిలు పాల్గొని రంగురంగులతో కూడిన ముగ్గులను వేశారని, మన సాంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండగ యొక్క ఆవశ్యకతను తెలియపరిచేలా ముగ్గులు వేసి విద్యార్థినిలు బహుమతులు గెలుచుకున్నారని విద్యార్థిలను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాములు సంజన, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, సాయి భరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు హీనా, సనా, నాగరాణి, సాయి, నివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌జీ-1 ఏరియాలో డైరెక్టర్ తిరుమలరావు పర్యటన..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి రామగుండం ఏరియా-1 వర్క్‌షాప్‌లో శుక్రవారం డైరెక్టర్ (ఈ అండ్ ఎం) యం. తిరుమలరావు సందర్శించారు. ముందుగా ఉద్యోగులం దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. పని చేస్తున్న స్థలాల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, బొగ్గు ఉత్పత్తిలో తమవంతు భాగస్వామ్యం, భద్రత, ఉద్యోగుల సంక్షమం గురించి వివరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగు లు, నాయకులు, మహిళా ఉద్యోగుల సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్, ఎస్ఓటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) విజయ్‌శేఖర్‌బాబు, ఏజీఎం (ఈ అండ్ ఎం) రామ్మోహన్, ఏజీఎం ఎస్‌టీపీపీ, ఆర్ అండ్ జీ, బీపీఏ కో-ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్, అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బొంకూరి కైలాసంను తొలగించాం..

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థ..

**రామగుండం, జనంసాక్షి :**
హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి మాదాసు చారేంద్ర సూచనల మేరకు నేషనల్ కోర్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి అమృత వీర ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న బొంకూరి కైలాసం సంస్థ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా, సంస్థకు వ్యతిరేకంగా ప్రవర్తించిన కారణంగా తేదీ: 08-01-2026న అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకొని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థ నుండి బొంకురి కైలాసంను తొలగించామని తెలిపారు.ఈ విషయాన్ని మన సంస్థకు చెందిన తెలంగాణ రాష్ట్ర సభ్యులు,అందరూ గమనించగలరని మనవి.

## ప్రతి ఓటరు ఓటు మ్యాపింగ్ తప్పనిసరి

**వేములవాడ, జనవరి 9**
**(జనం సాక్షి):**



ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు మ్యాపింగ్ తప్పనిసరని వేములవాడ తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరుగుతుందని, ఇందులో భాగంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ సంబంధిత బిఎల్ఓ లను సంప్రదించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సూపరిండెంట్ రహీం, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు

**కరీంనగర్, జనవరి 09 (జనంసాక్షి) :** నగరంలోని పారమిత విద్యాసంస్థలలో శుక్రవారం రోజున ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలు , తండ్రులకు పతంగుల ఎగిరివేత పోటీలను నిర్వహించారు. ఈ సంబురాలలో భాగంగా బొమ్మల కొలువు, బోగి మంటలు, సంక్రాంతి పిండి వంటకాలతో కూడిన వివిధ స్టాల్స్ నిర్వహించి సంక్రాంతి పిండి వంటకాలలలో దాగి ఉన్న ఆరోగ్యపరమైన రహస్యాలను తెలియ జేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థులు వేసిన రంగవల్లుల తో , గొబ్బెమ్మలతో సప్తవర్ణ శోభితంగా మారింది. విద్యార్థులు హరిదాసుల వేషాలలో చేసిన కీర్తనలు, చిన్నారులను దీవించే కార్యక్రమం భోగిపళ్ళు, భోగిమంటలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిట్టిపొట్టి చిన్నారులచే ప్రదర్శించబడిన నృత్యాలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ గంగిరెద్దుల ఆటలు, తొలుబొమ్మలాటలు, గాలిపటాల సందడి, హరిదాసుల కీర్తనలు, బసవన్న చిందులు, బోగి మంటలు, రంగు రంగుల ముగ్గులతో ఇంటిల్లిపాది ఆనందంగా గడుపుకునే తెలుగువారి పండుగ ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు చేసే దానధర్మాల గురించి వివరిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, శ్రీకర్, గోపికృష్ణ, శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.





## పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జనవరి 09 (జనంసాక్షి) :** పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. 28 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి అదే డివిజన్ లో మరో రోడ్డుకు 5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి 52 డివిజన్ విద్యాధరి స్కూల్ పక్కన 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి 37 డివిజన్ గాయత్రి నగర్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి 5 లక్షలతో శుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ పక్క రోడ్డు ఫార్మేషన్ కు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల అవసరాలను ఇబ్బందులను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, మాజీ కార్పోరేటర్లు ఆర్ష మల్లేశం, సరిల్ల ప్రసాద్, గంట కళ్యాణి శ్రీనివాస్, ముల్కల కవిత, దండి రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..

**గోదావరిఖని, జనంసాక్షి :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టడంతో పలువురు అభినందించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గోదావరిఖని 5వ ఇంక్లైన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (విఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌లోని హోలీవుడ్ షూస్ నిర్వాహకులు షేక్ జాన్ మహమ్మద్, తాజ్ సహకారంతో విద్యార్థులకు షూ అండ్ సాక్సులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దంపేట్ శంకర్‌గౌడ్ , ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్‌రావు, ఎంఈఓ మల్లేశం, సంస్థ సలహాదారులు లయన్, డాక్టర్ కే.రాజేందర్, జిఎం లయన్ బంక రామస్వామి, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్, సంస్థ ఫౌండర్, చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ హాజరై షూ అండ్ సాక్స్‌లు పంపించేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ నిర్వాకులు, తూము నరసయ్య, గడవేన సదానందం,భూపెల్లి జ్యోతి, దామోదర్ శర్మ,ముల్కల ప్రసాద్, భవాని దీక్ష యజ్ఞ సేవాసమితి అధ్యక్షుడు కట్ల సురేష్ భవాని, పాఠశాల హెచ్ఎం మల్లారెడ్డి,అధ్యాపకులు సమ్మయ్య, శ్రీనివాస్, రాజేశ్వరి, ప్రేమ్‌కుమార్, సరళ కుమారి, విద్యాసాగర్,రాజేశ్వరి,సరిత, జోష్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రిక్షిత జిల్లా స్థాయి బహుమతి సాధించడం అభినందనీయం..

**రామగుండం, జనంసాక్షి :**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్‌లోని (టీజీఎంఎస్ తెలంగాణ మోడల్ స్కూల్)కు పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని వై.రిక్షిత జిల్లా స్థాయి ఎల్టా ఒలింపియాడ్–జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి సాధించడం పాఠశాలకు అత్యంత గర్వకారణమని ప్రిన్సిపాల్ పి.సదానందం తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని వై.రిక్షితను పాఠశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) పి.సదానందం,ఉపాధ్యాయ బృందంతో కలిసి హృదయపూర్వకంగా అభినందించారు.ఆమె ఈ విజయం సాధించడంలో చూపిన పట్టుదల,కృషి ఉపాధ్యాయుల మార్గదర్శనం ప్రశంసనీయం అని తెలిపారు.ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు.



## చిన్న కొడప్గల్ శాలివాహన సంఘం తరఫున పిట్లం సర్పంచ్ కి ఘన సన్మానం

**పిట్లం జనవరి 09 (జనంసాక్షి)**

పిట్లం మండల పరిధిలోని చిన్న కొడప్గల్ శాలివాహన సంఘం సభ్యులు గురువారం రోజున పిట్లం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ కి సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు కుమ్మరి అనసూయ సాయిరాం, సునీత జితేందర్, చిన్న కొడప్గల్ వర్డ్ మెంబర్ కుమ్మరి కృష్ణ లోను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శాలివాహన లు స్థానిక ఎన్నికలలో భాగంగా మండలంలోని సర్పంచ్ వార్డు స్థానాలు కైవసం చేసుకోవడం రాజకీయంగా ఒక మెట్టు ఎక్కడమే అని ఇది చాలా గొప్ప విషయం అని అన్నారు అలాగే రానున్న రోజుల్లో మరింత అత్యున్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాలివాహన పెద్దలు కుమ్మరి రాములు చిన్న కోడపగల్ శాలివాహన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో ముగ్గుల పోటీలు

**సదా శివనగర్ జనవరి 9 (జనం సాక్షి)**



విద్యార్థులకు నందు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులంత ఎంతో ఉత్సాహంగా పాల్గొని, రంగు రంగుల రంగవళ్ళు లను ఎంతో ఆకర్షణీయంగా తీర్చి దిద్దారు.ఇందులో గెలుపొందిన వారు బి. ఎస్. సి బి.జడ్. సి.–ఫైనల్ ఇయర్ ప్రథమ బహుమతి,బి. కామ్ (సి. ఏ.) సెకండ్ ఇయర్ కి ద్వితీయ బహుమతి వచ్చాయి.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ మెంబెర్స్ నవనీత, ప్రియాంక తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంతి హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు




**ఆర్మూర్,జనవరి 9 (జనంసాక్షి):** పట్టణంలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిపారు.చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించడం, భోగిమంటల వేడుకలు,గాలి పటాలు ఎగురవేస్తూ పిల్లల ఉత్సాహన్ని రెట్టింపు చేశాయి.ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాత్మ మార్పులు సంభవిస్తున్న, సంస్కృతి సాంప్రదాయాల విలువ తగ్గదని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను విపులీకరించి విద్యార్థులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు తల్లి దండ్రులు,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నలంద పాఠశాలలో సంక్రాంతి సంబరాలు..

**ఆర్మూర్,జనవరి 9 (జనంసాక్షి):** పట్టణంలోని మామిడిపల్లి నలంద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, సంస్కృతి సంప్రదాయాల్లో హరిదాసు,ఎరుకల నాంచారి వేషాధారణలతో అందరిని ఆకట్టుకున్నారు.విద్యార్థులు గాలిపటాలను ఎంతో ఉత్సాహంతో ఎగిరి వేశారు.పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ సాగర్,కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పండగ ప్రాముఖ్యతను, మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### రెండు పడుక గదుల ఇండ్ల పంపిణీ

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

○ జూనియర్ కళాశాల మైదానంలో సభ నిర్వహణ..

○ మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**
జనవరి 11న రామగుండంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఇందులో రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్నందున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి రామగుండం నగరంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలో ఉన్న హెలిప్యాడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సభ ఏర్పాటు, గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో కలెక్టర్ సందర్శించే అధికారులకు పాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర మంత్రులు జనవరి 11న ప్రారంభిస్తారని, టూర్ షెడ్యూల్ త్వరలో ఖరారు అవుతుందని కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా గోదావరిఖని లోని జూనియర్ కళాశాల మైదానంలో 633 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు, 479 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు, 576 మంది నిరుపేదలకు ఇంటి స్థలం పట్టాలు, పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జూనియర్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభకు అవసరమైన బ్యారికేడ్ల, సౌండ్ సిస్టం, స్టేజ్, ప్రజలకు త్రాగు నీరు, ఇతర ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, మంత్రుల చేతుల మీదుగా ఇండ్ల పట్టాలు, నూతన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్స్ కాపీలు అందుకునే లబ్ధిదారుల వివరాలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతరకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి. పి.రామ్ రెడ్డి,ఆర్.డి.ఓ.గంగయ్య, ఏ.సి.పి. రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### నర్సింగాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్‌కు

# ఘనంగా వీడ్కోలు

**బోయిన్ పల్లి జనవరి 09 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని నర్సింగాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీర్ శేఖర్, మల్లేశం, ఎస్‌పీఎం రాజు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఏగుర్ల రాజు, గొడుగు శ్రీకాంత్, గుగులోతు తిరుపతి, కట్ట కిరణ్, తడక రాజు, అజయ్, మారుతి, నాగభూషణం, యమునా, కుమారస్వామి, భూమారావు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆదర్శ పాఠశాల దమ్మన్నపేట్ లో సంక్రాంతి సంబరాలు

**గంభీరావుపేట జనవరి 9 (జనం సాక్షి):**
తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముందస్తు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో ముగ్గుల పోటీలు, పతంగులను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీలత, ఉపాధ్యాయులు సుమలత, బాబుజాన్, శ్రీనివాస్, అంజుమ్, చంద్రశేఖర్, రేణుక, అబ్దుల్ రవూఫ్,సుహాసినీ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**పటిష్ట బందోబస్త్ చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ ఆవుల తిరుపతి**

**వీణవంక జనవరి 9 (జనంసాక్షి)**
వీణవంక మండలంలో రానున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. జాతరను భక్తి శ్రద్ధలతో,చట్ట నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మండల ప్రజలను కోరారు.జాతర సందర్భంగా మద్యం సేవించి గొడవలకు దిగడం,కావల్సుకొని అల్లర్లు సృష్టించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, మహిళలు భక్తులకు అసౌకర్యం కలిగించే చర్యలు చేస్తే వాటిని సహించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి ఏ విధమైన గొడవలు,హింసాత్మక చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారి స్పష్టం చేశారు.అవసరమైతే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ,గస్తీ,ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే జాతరను సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించగలమని ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు.



# సీతారాంపూర్ లో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత

**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సర్పంచ్ లక్ష్మీరెడ్డి..**

చిగురుమామిడి జనవరి09 (జనంసాక్షి):కరీంనగర్ పట్టణంలోని రాఘవేంద్ర క్రిటికల్ కేర్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గాజర్ల శరత్ కుమార్ రెడ్డి మండలంలోని గోలివెంకన్నపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేయగా గ్రామ సర్పంచ్ గోగురి వరలక్ష్మిమురహరి రెడ్డి,చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాణించాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి బెజ్జంకి ఆంజనేయులు,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






### రూరల్ ఎస్సై, ఎంపీడీవోను సన్మానించిన

# బండారుపల్లి పాలకవర్గం

బోధన్, జనవరి 9 ( జనంసాక్షి ) :
బోధన్ మండలం బండారుపల్లి గ్రామం నూతన పాలక వర్గం శుక్రవారం బోధన్ ఎంపీడీవో కిషోర్, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు బండారుపల్లి సర్పంచ్ కాడి సాయిలు, ఉపసర్పంచ్ సుభాష్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్ద గణేష్ పటేల్ తోపాటు గ్రామస్తులు అధికారులను కలిసి పరిచయ కార్యక్రమంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు

# పేద,మధ్య తరగతి విద్యార్థులకు “వరం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలయం

**మల్లాపూర్ జనవరి09 (జనంసాక్షి)**

మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గల పేద, మధ్య తరగతి విద్యార్థులకు వరమని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అన్నారు. బడి - బాట కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున అడ్మిషన్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో గల పేద,మధ్య తరగతి విద్యార్థులకు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక వరం వంటిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియెట్ లేదా తత్సమానమైన అర్హత గల విద్యార్థులకు ఈ కళాశాల ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు.కళాశాలలో చేరిన విద్యార్థులకు హాస్టల్ వసతి,కంప్యూటర్ ల్యాబ్, ఉపకార వేతనాల మంజూరు వంటి సౌకర్యాలతో పాటు క్విజ్, ఉపన్యాస,వ్యాస రచన,క్రీడలు వంటి పోటీలను నిర్వహించి, అన్ని రంగాలలో నైపుణ్యాలను పెంపొందించి, ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టం చేశారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ, కళాశాలలో అనుభవం గల ఉపన్యాసకులు ఉన్నారని,అడ్మిషన్ లను పెంచటానికి కళాశాల సిబ్బంది శాయశక్తులా కృషి చేస్తుందని అన్నారు.మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే అడ్మిషన్ లు తీసుకోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండి



సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బి. రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్, కళాశాలల ఉపన్యాసకులు అంజయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, నరేష్, మహేష్,రికార్డు అసిస్టెంట్ వై. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భార్య మృతితో భర్తకు ప్రమాద బీమా చెక్కు అందజేత..

ముత్తారం జనవరి 09(జనంసాక్షి)

భార్య మృతి చెందడంతో రెండు లక్షల చెక్కును భర్తకు అందజేసినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.మేనేజర్ తెలిపిన వివరాల మేరకు పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామానికి చెందిన శేరు విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విజయ ముత్తారం స్టేట్ బ్యాంక్ ఇండియా బ్యాంక్ లో ఖాతా దారురాలిగా ఉన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబివై)కింద 436 రూ.లు ఇన్సూరెన్స్ సంవత్సరానికి చెల్లించారు.ఈమెకు నామినీగా ఉన్న భర్త షేర్ రమేష్ కు బ్యాంక్ తరుపున రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను మేనేజర్ శుక్రవారం బ్యాంక్ లో అందజేసినట్లు మేనేజర్ తెలిపారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ చెల్లించే విధంగా ఉండాలని ఒకవేళ కుటుంబంలో ఎవరికైనా అనుకోని సంఘటన జరిగితే ఈ నగదు కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడుతుందని మేనేజర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నరేష్,ఆర్థిక అక్షరాస్యత సిబ్బంది గట్టు స్వామి,వరుణ్ కుమార్, నరేష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు..

**- మాంజా విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు..**

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చైనా మాంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణభద్రతను కాపాడే లక్ష్యంతో చైనా మాంజా అమ్మకాలు, నిల్వలు, రవాణాపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.చైనా మాంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని, గతంలో పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక బృందాలతో మార్కెట్లు, దుకాణాలు, గోదాములు, రోడ్లపై విస్తృత తనిఖీలు చేపట్టారు.చైనా మంజా తయారీ,అమ్మకం,నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని పోలీసులు స్పష్టం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మంజాను వినియోగించకుండా ఉండాలని,తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని సూచించారు.ఎక్కడైనా చైనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పోలీసులు తెలిపారు.



## అంబరిపేట రైతు వేదికలో సూరమ్మ కుడి చెరువు భూసేకరణ పై గ్రామ సభ

## గ్రామ సభలో పాలుగోన్న కోరుట్ల ఆర్ డి ఓ

**కథలాపూర్, జనవరి 9( జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని అంబరిపేట గ్రామంలోని శుక్రవారం రోజున గ్రామ సర్పంచి అధ్యక్షతన ఆర్ డి ఓ, కోరుట్ల సమక్షంలో కలికోట సూరమ్మ చెర్వు కుడి ప్రధాన కాలువ భూ సేకరణపై అంబరిపేట రైతు వేదిక లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సభలో కోరుట్ల ఆర్ డి ఓ, సేకరిస్తున్న భూమికి నష్టం పరిహారం గురించి వివరించారు. మరియు ఎంజాయ్ మెంట్ లిస్టు లో ఏవైనా చెట్లు పైప్ లైన్, నిర్మాణాలు రాకపోతే కూడా మళ్ళీ ధర ఖాస్తులు తీసుకోవడం జరిగింది. కుడి కాలువ నిర్మాణంకు సంభందించి అంబరిపేట్లో మొత్తం 120 మంది రైతులకు నోటీసు ఇవ్వడం జరిగింది మరియు ప్రభుత్వ, పట్టా భూముల పూర్తి విస్తీర్ణం ఎ. 73.031/2 గుంటలు సేకరించ బడుతుంది. ఇట్టి సభలో సర్పంచ్ అంబరిపేట శ్రీమతి వేముల లక్ష్మి గంగరాజం, ఉపసర్పంచ్ కరిపే సత్యనారాయణ, తహసీల్దార్, కథలాపూర్, ఆర్ ఐ రవీందర్, ఇరిగేషన్ ఏ ఈ హుషార్ సింగ్, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మాన సభ



**వీణవంక జనవరి 9 (జనం సాక్షి)**

వీణవంక మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి తెలంగాణ ముదిరాజ్ జేఏసీ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన సర్పంచుల సన్మాన సభను వీణవంక మండలం లోని అన్ని గ్రామాల సర్పంచులకు ఉపసర్పంచులకు కరీంనగర్ జిల్లాలోని ముదిరాజ్ సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులకు ఘనంగా వారికి శాలువలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు మాకు ఆహ్వానించి మమ్మల్ని సత్కరించినందుకు వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్,రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లింగాల పుష్పలత ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్య ముదిరాజ్ ,గౌరి శంకర్ ముదిరాజ్, తెలంగాణ మన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మత్స్య విభాగం మంద నాగేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ పట్టణ అధ్యక్షులు నిమ్మల కిషన్ ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ ముదిరాజ్ జేఏసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్,అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,తోపాటు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలలో మోడల్ ఎన్నికల నిర్వహణ

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మోడల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ మోడల్ ఎన్నికలలో పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్,ప్రతి తరగతికి ఒక లీడర్ లను ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా కూడా విద్యార్థులే వ్యవహరించడం,కౌంటింగ్ ప్రక్రియను సైతం విద్యార్థులు నిర్వహించారు. నిజమైన ఎన్నికలను అచ్చు పోలి ఉండేలా ఎన్నిక నిర్వహించడం వలన విద్యార్థులకు బాల్యం నుండే ప్రజాస్వామ్యం పట్ల గౌరవం పెరగడం, ఓటింగ్ ప్రక్రియ పట్ల అవగాహన కలగడం,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ మోడల్ ఎన్నికల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం అని మండల విద్యాధికారి లక్ష్మి తెలిపారు. ఎన్నికల నిర్వహణ అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు,ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులు గా గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్,ఉపసర్పంచ్ ఎలుక లక్ష్మి సదానందం లు పాల్గొని హెడ్ బాయ్ గా గెలిచిన సుశాంత్ ను,హెడ్ గర్ల్ గా గెలిచిన అనూజలను అభినందించారు. అనంతరం సర్పంచ్,ఉపసర్పంచ్ లను ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు దాసరి లక్ష్మి తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శివలీల, సురేష్,రవి,సంగీత,భూమయ్య,కె స్వామి,రవీందర్, వి స్వామి, నరేందర్,సతీష్ రెడ్డి,విజయలక్ష్మి, సమ్మయ్య లు పాల్గొన్నారు.

## మాజీ మావోయిస్టురాలి కుటుంబాన్ని పరామర్శ

**ముత్తారం జనవరి 09 (జనంసాక్షి):** ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టురాలు శారద ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ మావోయిస్టులు కలసి శుక్రవారం పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య, బియ్యని పోచల్లమల్లు, శ్రవణ్, కలవేన శేరాలు,తోపాటు తదితరులు పాల్గొన్నారు



# నేత్రదానం మహా పుణ్యకార్యం..

## ◆ నేత్రదాత కుటుంబాన్ని సత్కరించిన సదాశయ, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మరణించిన తర్వాత కూడా మరొకరి జీవితాల్లో వెలుగులు నింపడం నేత్రదానంతోనే సాధ్యమవుతుందని ఎన్టీపీసీ నర్రశాలపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మామిడి కుమారస్వామి, టీవీ ఛానల్ జర్నలిస్ట్ మామిడి సత్యనారాయణ సోదరుల తండ్రి మామిడి రాయలింగు నిరూపించారు. రాయలింగు ఇటీవల మరణించగా,ఆయన కుటుంబ సభ్యులు మహత్తర నిర్ణయం తీసుకుని నేత్రదానం చేశారు. దీంతో ఇద్దరికి చూపు ప్రసాదించిన కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం వారి నివాసంలో నేత్రదాత రాయలింగు సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్,రామగుండం,కమాన్పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.నేత్రదాత భార్య లక్ష్మ, కూతురు రేణుక, కుమారులు కుమారస్వామి, సత్యనారాయణలను అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి.మాధవరావు,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపు ఐలయ్య యాదవ్ చేతుల మీదుగా సత్కారించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం అత్యంత గొప్పది.ఒకరి మరణం ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపడం మహా పుణ్యం. ఇటువంటి నిర్ణయం తీసుకున్న మామిడి రాయలింగు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి" అని కొనియాడారు. మరిన్ని కుటుంబాలు కూడా నేత్రదానం వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో శ్రీసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో నేత్రదాత కుటుంబ



సభ్యులకు మొక్కను అందజేసి, నేత్రదాతకు నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమణ రెడ్డి, బీజేపీ రామగుండం నియోజక వర్గ ఇంచార్జి కందుల సంధ్యరాణి, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఎథిక్స్ కమిటీ సభ్యులు పందిళ్ళ శ్యామ్‌సుందర్, ప్రెస్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఇజయగిరి శ్యాంకుమార్, కోశాధికారి రాజ్‌కుమార్, జర్నలిస్టులు జక్కం సత్యనారాయణ, డి.చంద్రశేఖర్, బైరం సతీష్, రవి, రఘు, దబ్బేట శంకర్, సాగర్, నాగరాజు, కెనడి, కృష్ణ, శివ,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి రఘురామ్‌తోపాటు మాజీ కౌన్సిలర్ కల్వచర్ల క్రిష్ణవేణి, కాంగ్రెస్ నాయకుడు రహీం, సేవా సమితి సభ్యురాళ్ళు బిల్లా శ్రీదేవి, రమ్యయాదవ్, స్వప్న, శైలజ, స్వరూప పాల్గొన్నారు.



## ఆర్‌జీ-1 ఏరియా లేడీస్ క్లబ్ బొమ్మల కొలువు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఇల్లందు క్లబ్‌లో ఆర్‌జీ-1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత-లలిత్ కుమార్ అధ్యక్షతన 'బొమ్మల కొలువు' అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ సతీమణి ఎల్.వి.మాలతి-సూర్యనారాయణ, సంస్థ డైరెక్టర్ (ఇ.అండ్.యం) తిరుమల్‌రావు, సంస్థ డైరెక్టర్స్ కె.విజయలక్ష్మ-వెంకటేశ్వర్లు, పద్మ-తిరుమలరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు డైరెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి భారీ ఎత్తున ఊరేగింపుతో రావడం జరిగినది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బొమ్మల కొలువులో మన సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని ఇందులో ప్రత్యేకంగా వైకుంఠ ద్వారాలు చేదా బావి, పొలము, భోగి పండ్లు పోసే కార్యక్రమం, సమ్మక్క సారలమ్మ, చిలకలగుట్ట, నవగ్రహవనాలు, రాశి వనాలు, ఏడు విష్ణుద్వారాలు తో గరుడ ప్రవేశం, అమ్మోరు, శివుడు, రైసింగ్ తెలంగాణ, శాంతి బౌద్ధ విగ్రహం, ప్రాచీన వస్తువులు అన్ని ప్రదర్శించారు.ఈ విధంగా పల్లెటూరి వాతావరణన్ని సృష్టించి పూర్వపు చరిత్రని ప్రస్తుత వారికి తెలిపేలా బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన కుటీరం, మంచే, సంక్రాతి సంబురాలలో ఏర్పాటు చేసే,చుట్టు ప్రక్కల పల్లెటూరి వాతావరణం, చేదాబావి, సమ్మక్క సారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల పురాతన పనిముట్లు, ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి, ధనుర్మాసం సందర్భంగా దశవతారాలు వేషాదారణ తత్త్వంతో ఉట్టి పడే విధంగా వివిధ అలంక్రుత "బొమ్మల కొలువు" నిర్వహించటం జరిగింది ఈ బొమ్మల కొలువు వలన అందరికీ శుభం జరుగుతుందని తెలిపారు. మొదట వచ్చిన అతిథులు గణపతి పూజ చేసి ప్రారంభించి పాలు పొంగించి వేడుకలు నిర్వహించడం జరిగినది. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు .ప్రతి ఏటా నిర్వహించే "బొమ్మల కొలువు" ఎంతో రమ్యంగా ఉంటుందని , ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని అన్నారు.



## అంగన్వాడి సెంటర్ నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవం

**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ ప్రారంభోత్సవం భూమి పూజ చేయడం జరిగింది సర్పంచ్ మస్కూరి కాశీరాం ఉప సర్పంచ్ జీనుక రేవతి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. 9వ వార్డు మెంబర్ జినుక వెంకటి చొరవతో 9వ వార్డులో అంగన్వాడి సెంటర్ కోసం భూమి పూజ చేయడం ఆనందదాయకమని వార్డు ప్రజలు అన్నారు మరియు పాలకవర్గం సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, గ్రామ అధ్యక్షుడు మానీదాల లింబయ్య బోయిని నరసయ్య పాక మహేష్ తోట మల్లేశం లోకుర్తి శంకర్ అంగన్వాడి సూపర్వైజర్ లోకుర్తి శంకర్ జింక నారాయణ సభ్యులు పాల్గొన్నారుళి6:31 ఖఓ, 1/9/2026ఠ ఖీవజూ ఐనీనిజీతీజీనీజూవబిఏజీని: ఎనిమిది లక్షల ఈజీఎస్ నిధులలో భాగంగా భూమి పూజ చేయడం జరిగింది

## ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**కోనరావుపేట(జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో నిర్మితం అవుతున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు..ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి వారిని శుభాకాంక్షలు తెలియజేశారు.



## వీడియో కాల్ మాట్లాడుతూ వ్యక్తి ఉరేసుకొని బలవర్మరణం

**ఎల్లారెడ్డిపేట, జనవరి 09, (జనంసాక్షి) :**
ఓ వ్యక్తి దుబాయిలోని ఉన్న తన సహచారులకు వీడియో కాల్ మాట్లాడుతూ లైవ్లో ఫ్యాన్‌కు ఊరివేసుకొని బలవన్మరణం చేసుకున్న సంఘటన ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.



స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పొన్నాల సంజీవరెడ్డి (31)కి అప్పులు ఎక్కువగా అవ్వడం, గొడవలు జరగడంతో తీవ్ర మనస్థాపానికి గురై పడుకుంటానని బెడ్ రూమ్‌కి వెళ్ళి గడియ పెట్టుకుని వీడియో కాల్ దుబాయ్‌లో ఉన్న తన వారితో లైవ్‌లో మాట్లాడుతూ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. వెంటనే దుబాయిలో ఉన్నవారు కుటుంబ సభ్యులకు ఫోన్ చేయడంతో వెంటనే తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడడంతో క్షణాలలోనే విగతజీవిగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనబడ్డాడు. మృతునికి భార్య, ఒక కూతురు ఉన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేరళ స్కూల్ లో ముందస్తు సంబరాలు

**సైదాపూర్ జనవరి 9 (జనంసాక్షి)**
మండల కేంద్రం లోని కేరళ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగు రంగులా ముగ్గులు వేశారు. విద్యార్థులు హుషారుగా గాలి పతాలను ఎగురావేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు వున్నారు.



## బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో

# సత్తా చాటిన విద్యార్థి

**ఎల్లారెడ్డిపేట, జనవరి 09, (జనంసాక్షి) :**
అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవె స్కిల్ సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 8, 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఇన్ఫర్మేటిక్స్, కంప్యూటేషనల్ ఆలోచనలోని విభిన్న అంశాలు, నైపుణ్యాలపై దృష్టి సారించే టాస్క్‌లను పూర్తి చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. మధు మాలతి ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, జిల్లా కో ఆర్డినేటర్ ఎల్. మహేందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ ఎస్. మహేష్‌లు పాల్గొన్నారు.



# ముందస్తుగా కృష్ణవేణి విద్యాసంస్థలలోసంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలు..



**గోదావరిఖని జనంసాక్షి:**
స్థానిక కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లి లో ముందస్తుగా శుక్రవారం భోగి పళ్ళు పోయడం..ముగ్గుల పోటీలు..వేడుకలు కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ×డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల- శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముందుగా భోగి పళ్ళు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది .తదంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసి నటువంటి రంగవల్లిక లను సందర్శించి ఉత్తమ ప్రదర్శన కనిపించిన రంగవల్లి(ముగ్గు) కి మంజుల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ఇవ్వడం జరిగింది . పాఠశాల కరస్పాండెంట్ మంజుల-శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికి అందం ఇంటి ముందు ఉన్న ముగ్గు××తోనే వస్తుంది అని తెలియజేయడం జరిగింది.
చివరిసారిగా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మంజుల-శ్రీనివాస్ రెడ్డి భోగి మంటలను వెలిగించి తదంతరం అందరూ కలిసి భోగిమంటల ఆటపాటలతో కార్యక్రమాన్ని ముగించడం జరిగినది.ఇంతటి సంక్రాంతి పండుగ వాతావరణంను కల్పించిన ప్రధానో పాధ్యాయులను, ఉపాధ్యాయులను అభినందించారు.



**ఎయిర్ గన్ రైఫిల్, ఎయిర్ గన్ పిస్టల్ తల్వార్ తో పాటు మరో మూడు చిన్న కత్తులను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**కోరుట్ల బ్యూరో జనవరి9 (జనం సాక్షి):**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఎయిర్టెల్ నెట్వర్క్ సర్వీసెస్ నిర్వహించె ఉద్యోగస్తులను పట్టణానికి చెందిన మార్త శివకుమార్, భోగ శ్రీనివాస్, అడ్డగట్ల సురేష్ అనే ముగ్గురు మొబైల్ అసోసియేషన్ పేరుతో ఎయిర్టెల్ ఉద్యోగులు బిజినెస్ చేసుకోవాలంటే 10 లక్షల రూపాయలు డబ్బులు ఇస్తేనే బిజినెస్ చేసుకోగలరని లేకుంటే బిజినెస్ చేయలేరని బెదిరింపులకు పాల్పడ్డారు. దానికి భయపడిన ఎయిర్టెల్ ఉద్యోగులు 30 వేల రూపాయలు ఆన్లైన్లో పంపించారు. అయినా కూడా పది లక్షల రూపాయలు ఇవ్వాలని ఫోన్ వీడియో కాల్ లో హెయిర్ గన్ రైఫిల్, ఎయిర్ గన్ పిస్టల్,తల్వార్ , అలాగే మూడు కత్తులతో బెదిరించారు. ఎయిర్టెల్ ఉద్యోగులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శుక్రవారం రోజున పోలీసులు ముగ్గురిని పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఎయిర్ గన్ రైఫిల్, ఎయిర్ గన్ పిస్టల్ తల్వార్ తో పాటు మరో మూడు చిన్న కత్తులను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

బైట్;- సురేష్ (సీఐ కోరుట్ల)



## అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండాలి

**సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు..**

**సుందరగిరి ఉచిత వైద్య శిబిరంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ రాజగోపాల్ రావు..**

**చిగురుమామిడి జనవరి 09 (జనంసాక్షి):**
ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ,రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు కరీంనగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ రావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, పంచ్ జంగా శిరీష రెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిహెచ్ఎంఓ సందర్శించి ప్రజలకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో,ఉప కేంద్రాల్లో తప్పనిసరిగా సమయపాలన పాటించాలని,ఉదయం 9గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో, గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డితో కలిసి ఆ భవనాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తోపాటు డిపిఓ దృష్టికి తీసుకువెళ్లి భవనం పూర్తయ్యేలా చూస్తామని వారు తెలిపారు. భవనం పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలోని ఓ గదిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి, మండల వైద్యాధికారి సందీప్ రెడ్డి,డాక్టర్ నిహారిక,సంతోష్, గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు సభ్యుడు వంతడుపుల దిలీప్ కుమార్,ఏఎన్ఎంలు నిర్మల జ్యోతి,సరస్వతి,స్వరూప రాణి,కవిత,రజిత,మాలతి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్గురు త్యాగరాజ స్వామివారి ఆరాధన ఉత్సవములు

**- భక్తి సంగీత గీతాలతో ఆకట్టుకున్న దూలం రఘు బృందం**



**వేములవాడ (జనంసాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సద్గురు త్యాగరాజ స్వామివారి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వేములవాడ పట్టణానికి చెందిన దూలం రఘు కళాబృందం ఆలపించిన భక్తి గీతాలు శ్రోతల మనసులను దోచుకున్నాయి. శ్రుతి, లయతో కూడిన వారి గానాలు ఆలయ ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చాయి. సంగీత భజనలతో భక్తులు మైమరచిపోయి పరవశించారు. ఈ కార్యక్రమంలో సింగర్ మహేష్, వాజిద్, నవీన్‌తో పాటు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# జనంసాక్షి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**◆ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటే పత్రిక జనం సాక్షి**

**◆క్యాలెండర్ ఆవిష్కరణలో అధికారులు ప్రజాప్రతినిధులు**







**శంకరపట్నం జనవరి 9 జనం సాక్షి**
జర్నలిజం విలువలను కాపాడటంలోనూ, అక్షర విలువలను పెంచటడంలోనూ ముందువరుసలో నిలుస్తున్న జనంసాక్షి తెలుగు దినపత్రిక జనసాక్షి 2026 నూతన క్యాలెండర్ను మండల అధికారులు ప్రజాప్రతినిధులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరీంనగర్లో పురుడు పోసుకున్న ఈ పత్రిక నేటికీ తోడుగానే నిలుస్తోందని, ప్రజాకోణంలో అన్ని అంశాలనూ ప్రచురిస్తోందని అన్నారు. జనంసాక్షి విలేకరులు నిజాయితీ, నిబద్ధతకు దర్పణంగా ఉంటారని ప్రశంసించారు. పాత్రికేయ రంగంపాడై పోతోందని విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో జనంసాక్షి మాత్రం జనంవెంటే నిలిచేందుకు పాటుపడుతోందని చెప్పారు. ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటడంలో ముందు వరుసలో ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో మండల తహసిల్దార్ కే.సురేఖ, కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి, కేశవపట్నం గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ విజయ్ కుమార్, హుజురాబాద్ ఏఎంసి డైరెక్టర్ తనకు ప్రభాకర్ లు వారి వారి కార్యాలయాల్లో క్యాలెండర్ను ఆవిష్కరించారు.



